మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

హైదరాబాద్ HYDERABAD

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY ‖ 31.10.2023 ‖ సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 146 ‖ వెల (Price) రూ.6.50 ‖ పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12 t ‖ www.ntnews.com /ntdailyonline ‖ PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


విపక్షాలకు, తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఎప్పటి నుంచో చెప్తున్నారు. అనేకసార్లు ఆవేదన కూడా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతల, ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి, బీజేపీ నేతలు బండి సంజయ్, అర్వింద్, ఈటల రాజేందర్ తదితరుల మాటలు, చేతలు ఏ మాత్రం బాగాలేవని, ఈ విద్వేష ధోరణి సమాజాన్ని విషపూరితం చేస్తున్నదని.. ప్రజల మనసులు కలుషితం అవుతున్నాయని.. ఇది తెలంగాణకు మంచిది కాదని కేసీఆర్ ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. ఆయన అనుమానమే నిజమైంది. అనుకున్నంతా జరిగింది. పచ్చటి తెలంగాణలో నెత్తుటి రాజకీయం మొదలైంది.


తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ 13 ఏండ్ల పాటు నడిపారు. రాష్ట్రాన్ని సాధించారు. శాంతియుతంగా.. ప్రశాంతంగా! గత పదేండ్లుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలిస్తున్నారు. తూటా పేలకుండా.. కర్ఫ్యూ రాకుండా! ఒకప్పుడు అనేక అలజడులతో అతలాకుతలమైన తెలంగాణను తల్లికోడి పిల్లల్ని కాపాడుకున్నట్టు.. రక్తపు చుక్క చిందకుండా కేసీఆర్ కాపాడుకుంటూ వస్తున్నారు. ఫలితంగానే గత పదేండ్లుగా శాంతికి చిరునామాగా మారింది. ఇటువంటి తెలంగాణలో అధికారం కోసం.. కాంగ్రెస్, బీజేపీలు చిచ్చు పెడుతున్నాయని కేసీఆర్ చెప్పిన మాట నేడు నిజమైంది. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. చేసింది ఒక కాంగ్రెస్ కార్యకర్త. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పర్వంలో ఒక అభ్యర్థిపై హత్యాయత్నం జరగడం బహుశా ఇదే మొదటిసారి.

నాలుగు ఓట్ల కోసం కాంగ్రెస్, బీజేపీ నేతలు విచ్చలవిడిగా, అడ్డూ అదుపూ లేకుండా, చిన్నంతరం పెద్దంతరం చూడకుండా వాడుతున్న భాష తెలంగాణ భవిష్యత్తుకు మంచిది కాదన్న కేసీఆర్ మాట అక్షరసత్యమైంది. నాయకులు నోటికొచ్చినట్టు మాట్లాడుతుంటే.. చేతికొచ్చినట్టు చేస్తామన్నట్టుగా కార్యకర్తలు తీవ్రవాదులుగా మారుతున్నారు. హత్యాయత్నంలో ప్రభాకర్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. గన్‌మన్ కాపాడటం.. సకాలంలో వైద్యసదుపాయం అందడం వల్ల ఆయన త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి అది అందని ద్రాక్షేనని అర్థమైంది. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ దూసుకు పోతుండడం.. కేసీఆర్‌దే హ్యాట్రిక్ విజయమని సర్వేలు ముక్తకంఠంతో చెప్తుండటం, టికెట్ల అమ్మకాలతో పార్టీ రచ్చరచ్చగా మారడం, ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులంతా పార్టీ నుంచి వెళ్లి పోతుండటంతో రేవంత్‌రెడ్డి బ్యాచ్‌కి ఓటమి తప్పదని అర్థమైంది. ఆ నిస్పృహలోనే అది నీచ రాజకీయాలకు ఒడిగడుతున్నది.

ఇంత జరిగినా కాంగ్రెస్‌కు జ్ఞానం రాలేదు. ప్రభాకర్‌రెడ్డిపై దాడి అంతా డ్రామా అని చూపించడానికి మొదట ప్రయత్నించి విఫలమైంది. తర్వాత దాడి చేసిన వ్యక్తి తమ వాడు కాదని చెప్పడానికి అది ఫేక్ ప్రచారాలకు దిగింది. ఫొటోలు మార్ఫ్ చేసి అతడిని బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తగా చూపించడానికి ప్రయత్నించింది.

*ఇలాంటి కాంగ్రెస్‌కు ఓటేస్తే... రేపు మన తెలంగాణ ఏంగావాలె?*






దౌల్తాబాద్ మండలంలో సోమవారం కాంగ్రెస్ కార్యకర్త జరిపిన హత్యాయత్నంలో గాయపడి స్పృహ కోల్పోయిన దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి (ఇన్‌సెట్) దవాఖానలో ప్రభాకర్‌రెడ్డి కడుపు నుంచి తొలగించిన చిన్నపేగు భాగం

# పచ్చటి తెలంగాణలో

రౌడీ కాంగ్రెస్
డౌన్ డౌన్

# నెత్తుటి రాజకీయం

## ఓటమి భయంతో కాంగ్రెస్ అరాచకీయం



దవాఖాన ఐసీయూలో ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించి భావోద్వేగానికి గురవుతూ ఆప్యాయంగా తలనిమురుతున్న సీఎం కేసీఆర్

## గెల్వలేక దాడులా.. ఖబడ్దార్

### మాకు తిక్కరేగితే.. దుమ్ములోకి మిగలరు: సీఎం హెచ్చరిక

- మాకో కత్తి దొరుకదా? మాకు చేతుల్లేవా?
- ఎజెండా లేక.. ఎదుర్కోలేక దాడులు చేస్తారా?
- ఈ గూండాగిరీ ఏంది? కత్తులతో పొడ్సుడేంది?
- పదేండ్లలో ఎన్నడైనా హింసకు పాల్పడినమా?
- ఈ దాడి ప్రభాకర్‌రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద!
- విపక్షానికి దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోండి
- దాడులు ఆపకపోతే అంతకన్న దీటుగా జవాబిస్తం
- తీవ్రస్వరంతో ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్30 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో గెలవడం చేతకాక కత్తులతో దాడులు చేస్తారా?.. మాకు తిక్కరేగితే దుమ్ము దుమ్ము చేస్తం అని ప్రతిపక్షాలను బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించారు. 'చేతకాని దద్దమ్మలు, వెధవలు, సిద్దిపేట జిల్లాలో మా ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేశారు. భగవంతుడి దయతో ప్రాణాపాయం తప్పింది. ఇది రాజకీయమా? అరాచకమా? మంచిగా పని చేసే పార్టీపై, నాయకులపై దాడులా? తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు సర్వనాశనం చేశారు. ఇప్పుడు ఎన్నికలు ఎదుర్కొనే ధైర్యం లేక కత్తులతో దాడులు చేస్తున్నారు. ఇది ప్రభాకర్‌రెడ్డిపై దాడి కాదు. కేసీఆర్ › 4వ పేజీలో

## బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం

### కత్తితో పొడిచిన కాంగ్రెస్ కార్యకర్త.. ప్రచారంలో చిందిన రక్తం

- సూరంపల్లి ప్రచారంలో దాడికి తెగబడిన గటాని రాజు
- కాపాడిన గన్‌మన్.. హుటాహుటిన హైదరాబాద్‌కు
- 4 చోట్ల లోతైన గాయాలు.. 4 గంటల సుదీర్ఘ సర్జరీ
- చిన్నపేగును 10 సెం.మీ. కత్తిరించినట్టు వైద్యుల వెల్లడి
- సహచర మిత్రుడి కోసం పరిగెత్తుకుంటూ వచ్చిన హరీశ్
- దవాఖానలో భావోద్వేగం.. సర్జరీ అయ్యే వరకు వెన్నంటే
- సీఎం కేసీఆర్ మనస్తాపం.. ఖేడ్ సభ సత్వరమే ముగింపు
- వెన్వెంటనే పర్యటన ముగించి నేరుగా దవాఖానకు సీఎం
- నిందితుడు రాజును పట్టుకున్న పోలీసులు.. కత్తి స్వాధీనం
- కాంగ్రెస్ తీరుపై భగ్గుమన్న బీఆర్ఎస్.. నేడు దుబ్బాక బంద్

(నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్)

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. సోమవారం ఆయన సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా, ఓ దుండగుడు పక్కా ప్లాన్‌తో కత్తితో దాడి చేశాడు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ప్రచారం పూర్తి చేసుకొని మరో గ్రామానికి బయలుదేరారు. సూరంపల్లి చర్చి పాస్టర్ రంగయ్య తల్లి నర్సవ్వ ఇటీవల చనిపోయిన విషయం తెలుసుకొన్న ఎంపీ.. వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఇంటి నుంచి తన వాహనం ఎక్కేందుకు ప్రభాకర్‌రెడ్డి వస్తుండగా, గటాని రాజు అనే వ్యక్తి ఎంపీ కడుపులో కత్తితో దారుణంగా పొడిచాడు. సూరంపల్లిలో ఎంపీ ప్రచారం ముగిసిన వెంటనే కవరేజీకి వచ్చిన పాత్రికేయులు వెళ్లిపోయారు. రాజు మాత్రం ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని అనుసరిస్తూ పాస్టర్ రంగయ్య ఇంటి వద్దకు వెళ్లాడు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని విష్ చేస్తున్నట్టు దగ్గరికి వచ్చి, తన ప్యాంట్ జేబులో › 4వ పేజీలో



కాంగ్రెస్ కండువాతో నిందితుడు గటాని రాజు

- కాంగ్రెస్‌లో క్రియాశీల కార్యకర్తగా రాజు
- సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్‌లు
- 'జై కాంగ్రెస్ మిరుదొడ్డి మండలం' ట్యాగ్‌లైన్
- మెడలో ఆ పార్టీ కండువా వేసుకొన్న డీపీ
- దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం ప్రచారం
- దాడిపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దొంగ మాటలు
- బీజేపీ కార్యకర్త అని తప్పించుకొనే ప్లాన్
- నర్సింహులు అనే వ్యక్తి వీడియోతో ఫేక్ న్యూస్
- మరోసారి బీఆర్ఎస్ కార్యకర్త అని ప్రచారం
- శాంతి అంటేనే కాంగ్రెస్ పార్టీ అంటూ సుద్దులు
- సోషల్ మీడియాతో బండారం బట్టబయలు

## రేవంత్ ఫేక్ రాజకీయం

ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి హత్యారాజకీయాలకు ఒడిగడుతున్న కాంగ్రెస్.. దాన్నుంచి తప్పించుకోవడానికి ఫేక్ ప్రచారానికి తెగబడింది. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసింది కాంగ్రెస్ కార్యకర్త అని స్పష్టంగా తెలిసిపోతున్నా.. దాన్ని కప్పిపుచ్చుకొనేందుకు నకిలీ ఫొటోలు, వీడియోలతో మభ్యపెట్టే ప్రయత్నం చేసింది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ సమక్షంలో బీజేపీలో చేరిన ఓ వ్యక్తి ఫొటోను సోషల్ మీడియాలో వైరల్ చేసి.. అతడే ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డట్టు రేవంత్ బ్యాచ్ తొలుత ప్రచారం చేసింది. తర్వాత రాజు మెడలో గులాబీ కండువా ఉన్నట్టుగా ఓ ఫొటోను మార్ఫ్ చేసి అతడు బీఆర్ఎస్ కార్యకర్తే అని మోసగించే ప్రయత్నం చేసింది. రేవంత్ బ్యాచ్ బండారాన్ని సోషల్ మీడియా బట్టబయలు చేసింది. › 3

## గులాబీ జయకేతనం › 7

- తెలంగాణలో గెలిచేది బీఆర్ఎస్సే
- సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా
- రెండు సర్వేల్లోనూ ఇదే సుస్పష్టం
- 77 సీట్లు వస్తాయన్న రాజ్‌నీతి సర్వే
- 70 సీట్లు గ్యారంటీ: శ్రీ ఆత్మసాక్షి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

Eggs Retail Rate ₹ 68 per dozen

| | kg |
| --- | --- |
| Ex Farm Live Bird | 114 |
| Dressed with Skin | 197 |
| Retail Live Bird | 136 |
| Skin Less | 224 |

Conditions Apply

Issued in the interest of consumers





'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆరెస్సెస్' సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

## ఆరెస్సెస్ గుప్పిట్లో కాంగ్రెస్

- ఆదిలాబాద్ నేతల ఆగ్రహం.. ఆఫీసు ముందు భారీ ధర్నా
- 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆరెస్సెస్' పేరిట కార్యకర్తల సమావేశం
- పదవి పోయినా 'కంది' కోసం పనిచేయం: సాజిద్‌ఖాన్

### టికెట్ల లొల్లి మరింత తీవ్రం

- మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ఆఫీస్‌పై దాడి › II
- బోథ్‌లో అసమ్మతివాదుల నిరసన ర్యాలీ

## తెలంగాణ టీడీపీకి పార్టీ చీఫ్ గుడ్‌బై

### పార్టీకి రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్



- తెలంగాణపై మళ్లీ టీడీపీ కుట్ర
- కాంగ్రెస్ రేవంత్‌తో మిలాఖత్
- అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరం
- కాంగ్రెస్‌కు ఓట్లు మళ్లించే యత్నం
- పార్టీ క్యాడర్‌కు లోకేశ్ ఆదేశాలు
- తప్పుపట్టిన కాసాని జ్ఞానేశ్వర్

› 3



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి

## బీఆర్ఎస్‌లోకి రమాదేవి

మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు › II